
www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
తెలంగాణ దిక్సూచి
శనివారం | 10 | జనవరి | 2026 | పేజీలు: 08




# ప్రజలకు భరోసా ప్రభుత్వ ఆసుపత్రి

## నాణ్యమైన వైద్య సేవలు

## ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



మహబూబ్ నగర్, అక్షిత ప్రతినిధి : ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని పేద, మధ్యతరగతి ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించే విశ్వసనీయ కేంద్రంగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని సందర్శించి, అక్కడ ప్రజలకు అందుతున్న ..మిగతా 2లో

# రూ. 80 కోట్లతో నర్సంపేట సుందరీకరణ

## అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్ కాంగ్రెస్

## పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ప్రగతి శూన్యం

## మున్సిపల్ ఎన్నికల్లో 30 వార్డులు క్లీన్ స్వీప్ చేస్తాం

## ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి వెల్లడి



నర్సంపేట, అక్షిత ప్రతినిధి: నర్సంపేట పట్టణాభివృద్ధి కేవలం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమైందని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. గత బీఆర్ఎస్ పాలకులు పదేళ్ల కాలంలో బూటకపు మాటలు తప్ప నియోజకవర్గానికి చేసిందేమీ లేదని విమర్శించారు. స్థానిక ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు.?ఈ సందర్భంగా మాధవరెడ్డి మాట్లాడుతూ.. గత ప్రభుత్వ హయాంలో ఇద్దరు చైర్మన్లు, అధికార పార్టీ ఎమ్మెల్యే ఉన్నా పట్టణంలో ..మిగతా 2లో



# భక్తులకు అసౌకర్యం కల్గించొద్దు

## 23 నుండి 30 వరకు చెరువుగట్టు జాతర

## భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి



నల్గొండ టౌన్, అక్షిత న్యూస్ : ఈనెల 23 నుండి 30 వరకు నిర్వహించనున్న చెరువుగట్టు శ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం, డైరీ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి ,జిల్లా కలెక్టర్ బి .చంద్రశేఖర్, అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, జిల్లా అధికారులతో కలిసి చెరువుగట్టు పార్వతి జడల రామలింగేశ్వర స్వామి దేవాలయ ..మిగతా 2లో

# రహదారులకు కొత్త శోభ

## షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

## షాద్ నగర్ నుంచి చేగూరు వరకు రూ.19.40 కోట్లతో రహదారి పనులు ప్రారంభం..

## గత ప్రభుత్వ నిర్లక్ష్యంపై ఎమ్మెల్యే ఆగ్రహం



షాద్ నగర్, అక్షిత ప్రతినిధి : బి ఆర్ ఎస్ ప్రభుత్వ హయాంలో దయనీయంగా మారిన రహదారులకు కాంగ్రెస్ మార్పు కలర్ ఇచ్చి అద్భుతంగా తయారు చేయబోతున్నామనిషాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. షాద్ నగర్ నుంచి చేగూరు వరకు రెండు లైన్ల రహదారిని రూ. 19.40 కోట్లతో శుక్రవారం ఆయన లాంఛనంగా ప్రారంభించారు. ఫరూక్ నగర్ మంచి బుగ్గోని గూడా, చంద్రాయన గూడా నుంచి మామిడిపల్లికి అనుసందానంగా ..మిగతా 2లో

# పేదింటి బిడ్డలకు ఆసరా



## కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ దేశానికే ఆదర్శం

## ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

## రూ 1.కోటి 94 లక్షల విలువైన చెక్కుల పంపిణీ

పటాన్‌చెరు, అక్షిత ప్రతినిధి : కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు దేశానికే ఆదర్శం అని శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. శు క్రవారం సాయంత్రం పటాన్‌చెరు డివిజన్ పరిధిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో నియోజకవర్గం పరిధిలోని అమీన్‌పూర్, రామచంద్రపురం, గుమ్మడిదల, జిన్నారం, పటాన్‌చెరు రెవెన్యూ మండలాల పరిధిలోని ..మిగతా 2లో

## ప్రజలకు భరోసా ప్రభుత్వ ఆసుపత్రి

**మొదటి పేజీ తరువాయి...**

వైద్య సేవల గురించి వైద్యులను, సిబ్బందిని అడిగి వివరాలు తెలుసుకున్నారు. ఆసుపత్రిలోని ప్రతి వార్డును క్షుణ్ణంగా పరిశీలించి, రోగులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. అంతకుముందు, తన స్వంత నిధులతో అందిస్తున్న యెన్నం హెల్త్ కిట్ ను మహబూబ్ నగర్ నియోజకవర్గానికి చెందిన నవజాత శిశువుల తల్లులకు ఎమ్మెల్యే అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ ఆసుపత్రి అంటే కేవలం చికిత్స అందించే కేంద్రం మాత్రమే కాకుండా ప్రజల నమ్మకానికి, భరోసాకు ప్రతీకగా నిలవాలని అన్నారు. అందుకే ఆసుపత్రిలో మౌలిక వసతుల అభివృద్ధి, అత్యాధునిక వైద్య పరికరాల సమకూర్పు, ప్రత్యేక వైద్య విభాగాల విస్తరణతో పాటు తగిన సంఖ్యలో వైద్యులు, సిబ్బంది నియామకం వంటి అంశాలపై సమగ్ర కార్యాచరణ అమలు చేస్తామని స్పష్టం చేశారు. పేదలు, సాధారణ ప్రజలు ప్రైవేట్ ఆసుపత్రులపై ఆధారపడకుండా, ప్రభుత్వ ఆసుపత్రిలోనే అందుబాటులో నాణ్యమైన వైద్యం పొందాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. ఆ దిశగా మహబూబ్ నగర్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి అభివృద్ధికి అవసరమైన నిధులు, ప్రభుత్వ అనుమతులు తీసుకురావడానికి తన వంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ప్రజల ఆరోగ్యాన్ని కాపాడటమే అసలైన అభివృద్ధి అని, వైద్య రంగంలో తీసుకునే ప్రతి నిర్ణయం భవిష్యత్ తరాల జీవన ప్రమాణాలను నిర్ణయిస్తుందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ రంగ అజ్మీర, హాస్పిటల్ డెవలప్మెంట్ కమిటీ సభ్యులు బెజ్జుగం రాఘవేంధర్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, మహబూబ్ నగర్ ఫస్ట్ పర్యవేక్షకులు గుండా మనోహర్, హెచ్ ఓ డి డాక్టర్ మాధవి, స్త్రీ వైద్యనిపుణులు డాక్టర్ ఆశాజ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## రహదారులకు కొత్త శోభ

**మొదటి పేజీ తరువాయి...**

చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం రహదారులను పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని ఆరోపించారు. గత ప్రభుత్వ హయాంలో ఏం జరిగిందో, ప్రస్తుతం ఎలాంటి అభివృద్ధి జరుగుతుందో ప్రజలు అంచనా వేయాలని సూచించారు. రెండు సంవత్సరాలలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేశామని, రానున్న మూడు సంవత్సరాలలో మరింత వేగంగా పనులు చేపడతామని ఆయన వెల్లడించారు. వ్యవసాయ గ్రామాలైన వీర్లపల్లి, చేగూరు, అప్పారెడ్డి గూడ లాంటి గ్రామాలకు రవాణా వ్యవస్థ ఎంతో అవసరమని, దానిని దృష్టిలో పెట్టుకొని ఈ పనులకు శ్రీకారం చుట్టడం జరిగిందని వెల్లడించారు. అధికారులు కూడా ఈ రహదారి పనులను యుద్ధప్రాతిపదికన చేపట్టేందుకు సిద్ధంగా ఉన్నారని వెల్లడించారు. అయితే ఇది రెండు లైన్ల రోడ్డు కాబట్టి విస్తరణకు గ్రామాల ప్రజలు సహకరించాలని ఆయన కోరారు. రాజకీయాల్లో ఒడిదుడుకులు సహజమని గతంలో ఉన్నవాళ్లు ఏం చేశారో.. ప్రస్తుత పాలకులు ఏం చేస్తున్నారో ప్రజలు గుర్తించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజలు ప్రగతి పనులకే తప్ప ప్రలోభాలకు తలవంచకూడదని ఆయన అన్నారు. ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేసి సాధించుకోవాలని సూచించారు.

## పేదింటి బిడ్డలకు ఆసరా

**మొదటి పేజీ తరువాయి...**



194 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల ద్వారా మంజూరైన రూ.1 కోటి 94 లక్షల విలువైన చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి దళారుల ప్రమేయం లేకుండా సంక్షేమ పథకాలు అందజేస్తున్నామని తెలిపారు.పటాన్‌చెరు నియోజకవర్గంలో అవినీతి,అక్రమాలకు తావు లేకుండా సుపరిపాలన లక్ష్యంగా పనిచేస్తున్నామని తెలిపారు.పేదింటి ఆడపిల్లల తల్లిదండ్రులకు కళ్యాణ లక్ష్మి కొండంత ఆసరగా నిలుస్తోందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, తాసిల్దార్ రంగారావు,రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఖాజా,సీనియర్ నాయకులు రాజు, వెంకటేష్,ఇమ్రాన్, తదితరులు పాల్గొన్నారు.

# భక్తులకు అసౌకర్యం కల్గించొద్దు

**మొదటి పేజీ తరువాయి...**

ఆవరణలో బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై సమావేశం నిర్వహించారు.

ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ బ్రహ్మోత్సవాలకు హాజరయ్యే భక్తులను అంచనా వేసి అందుకు తగ్గట్టుగా ఏర్పాట్లు చేయాలని అన్నారు.బ్రహ్మోత్సవాల సందర్భంగా చెరువు గట్టు పై కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని ,కంట్రోల్ రూమ్ కి వచ్చే ఫిర్యాదులు అన్నింటిని ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలని అన్నారు. చెరువుగట్టు దేవాలయానికి ఎంతో ప్రాముఖ్యత ఉందని, హైదరాబాద్ తో పాటు, ఇతర ప్రాంతాల నుంచి భక్తులు వస్తారని, అంతేగాక భక్తులు నిద్ర చేయడం ఇక్కడ అలవాటుగా ఉందని, అందువల్ల భక్తులకు అవసరమైన ఏర్పాట్లలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా చూడాలన్నరు. బ్రహ్మోత్సవాలపై విస్తృత ప్రచారం కల్పించాలని, హయత్ నగర్ నుండి చెరువుగట్టు వరకు ప్రత్యేక బస్సులు నిర్వహించాలని ఆర్టీసీ అధికారులతో కోరారు. అలాగే బ్రహ్మోత్సవాల సందర్భంగా ట్రాఫిక్ నియంత్రించాలని, మద్యం, మత్తు పదార్థాల వంటివి లేకుండా చూడాలని ,పార్కింగ్ లో భక్తులు ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు.

చెరువుగట్టు శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి దేవాలయం అభివృద్ధికి అవసరమైతే పబ్లిక్ ప్రైవేట్ భాగస్వామ్యంతో అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటామని, ఈ దేవాలయానికి స్వయం సమృద్ధి ఉన్నందున భవిష్యత్తులో ఎంతో అభివృద్ధి చెందే అవకాశం ఉందన్నారు.






నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం సమావేశానికి అధ్యక్షత వహించి మాట్లాడుతూ ఉమ్మడి నల్గొండ జిల్లాలో యాదగిరిగుట్ట తర్వాత అతిపెద్ద దేవాలయం చెరువుగట్టు పార్వతి జడల రామలింగేశ్వర స్వామి దేవాలయం అని అన్నారు. ప్రతి అమావాస్యకు 50 వేల వరకు భక్తులు ఇక్కడ నిద్ర చేస్తారని, ఏళ్ల తరబడి ఈ దేవాలయంలో బ్రహ్మోత్సవాలు నిర్వహించడం జరుగుతున్నదని, అధికారులు, ప్రజాప్రతినిధులు అందరు కలిసి ఈ సంవత్సరపు బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలని కోరారు. శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి దేవాలయానికి వంద కోట్ల రూపాయలతో మాస్టర్ ప్లాన్ రూపొందించడం జరిగిందని, వచ్చే నెలలో ఈ పనులకు రాష్ట్ర ముఖ్యమంత్రి ద్వారా శంకుస్థాపనకు చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు. ప్రతి సంవత్సరం దేవాలయం ద్వారా 15 కోట్ల రూపాయల ఆదాయం వస్తున్నట్లు ఆయన వెల్లడించారు.

జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ మాట్లాడుతూ ఈనెల 23 నుండి జరిగే శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలకు లక్షల సంఖ్యలో భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున అన్ని శాఖల సమన్వయంతో ఎలాంటి సమస్యలు రాకుండా బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలన్నారు. సిసిటీవీలను కమాండ్ కంట్రోల్ రూమ్ కు టై అప్ చేయాలని, గుట్టపైన, పార్కింగ్ వద్ద హెల్ప్ డేస్క్ ఏర్పాటు చేయాలని, కింది నుండి దేవాలయానికి వెళ్లే రహదారి ఇబ్బందులు లేకుండా గుంతలు పూడ్చాలని అన్నారు.

సమావేశం అనంతరం ఆయన అధికారులతో మాట్లాడుతూ ఏడు రోజులపాటు నిర్వహించే బ్రహ్మోత్సవాలు పూర్తిగా విజయవంతం చేసేందుకు రూట్ ప్లాన్ తయారు చేయాలని, భక్తులు పార్కింగ్ లో దిగినప్పటి నుండి దర్శనం చేసుకుని తిరిగి పార్కింగ్ కు వచ్చేవరకు ఎలాంటి ఇబ్బందులు పడకుండా అన్ని రకాల ప్రణాళికలు రూపొందించాలని, బ్రహ్మోత్సవాల సందర్భంగా 26 ఉదయం నిర్వహించే కల్యాణోత్సవం ఆరోజు ప్రముఖులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలని, తగినంత బ్యారికేడింగ్ ఏర్పాటు చేయాలని, కళ్యాణ ఉత్సవాన్ని తిలకించేందుకు భక్తులకు షామీనాలు, లైవ్ స్క్రీన్ ఏర్పాటు చేయాలని ,వాలంటీర్స్ ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ నెల 21 లోగా పనులన్నిటిని పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు.

రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ ,ఆర్ డి ఓ వై. అశోక్ రెడ్డి, డిఎస్పి శివరామిరెడ్డి, దేవాలయ ఈవో మోహన్, నార్కెట్పల్లి తహసిల్దార్ వెంకటేశ్వ ర రావు,సర్పంచ్ కృష్ణ,ప్రధాన అర్చకులు రామలింగేశ్వర శర్మ, జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు హాజరయ్యారు.

ఈ సందర్భంగా ఆయా శాఖల అధికారులు బ్రహ్మోత్సవాలలో వారి శాఖ ద్వారా నిర్వహించే కార్యక్రమాలు వివరించారు.

# రూ. 80 కోట్లతో నర్సంపేట సుందరీకరణ

**మొదటి పేజీ తరువాయి...**



తట్టెడు మట్టి కూడా పోయలేదని విమర్శించారు. కేవలం ఎన్నికల ముందు తప్పుడు జీవోలతో ప్రజలను మభ్యపెట్టారని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన రెండు సంవత్సరాల్లోనే సుమారు రూ. 80 కోట్ల నిధులతో సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులను పరుగులు పెట్టిస్తున్నామని తెలిపారు.

**పట్టణ రూపురేఖలు మారుస్తాం**

పోలీస్ స్టేషన్ నుండి మాదన్నపేట వరకు రూ. 9 కోట్లతో 60 ఫీట్ల రోడ్డు పనులు చేపట్టామని, పట్టణ అంతర్గత అభివృద్ధికి రూ. 40 కోట్లు కేటాయించామని ఎమ్మెల్యే వివరించారు. మహేశ్వరం నుండి పర్శ నాయక్ తండా వరకు రూ. 10 కోట్లు, ముగ్ధంపురం నుండి రాజపల్లె వరకు రూ. 8 కోట్లతో సెంట్రల్ లైటింగ్, డ్రైనేజీ పనులు యుద్ధప్రాతిపదికన సాగుతున్నాయని పేర్కొన్నారు. జీవోలు తేవడమే కాదు.. టెండర్లు పూర్తి చేసి క్షేత్రస్థాయిలో అభివృద్ధిని చూపిస్తున్నామని స్పష్టం చేశారు.

**వైద్యం, తాగునీటిపై ప్రత్యేక నజర్**

గతంలో హడావుడిగా ప్రారంభించిన ఆసుపత్రికి మిషనరీ లేక, బిల్లులు చెల్లించక అస్తవ్యస్తంగా ఉంటే.. తమ ప్రభుత్వం వచ్చాక నిధులు విడుదల చేసిందని తెలిపారు. ముఖ్యమంత్రి ద్వారా రూ. 150 కోట్లతో మెడికల్, నర్సింగ్ కాలేజీలకు శంకుస్థాపన చేయించామని, మరో రూ. 9 కోట్లతో ఆసుపత్రికి అత్యాధునిక యంత్రాలను మంజూరు చేయించినట్లు చెప్పారు. అలాగే, రూ. 9 కోట్లతో అశోక్ నగర్ ఫిల్టర్ బెడ్‌ను పునర్ధరించి, రాబోయే వేసవి నుండి నర్సంపేట ప్రజలకు 360 రోజులు నిరంతరాయంగా తాగునీరు అందిస్తామని హామీ ఇచ్చారు.

సంక్షేమ పథకాలే గెలుపు గుర్రాలుప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారంటీలు, ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇళ్లు, మహాలక్ష్మి పథకం, సన్నబియ్యం పంపిణీ వంటి కార్యక్రమాలు ప్రతి ఇంటికి మేలు చేస్తున్నాయని ఎమ్మెల్యే అన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటుందని, రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో నర్సంపేటలోని 30 స్థానాల్లో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు, మండల నాయకులు, ప్రజా ప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

www.aakshitha.com People's voice అక్షిత AKSHITHA NATIONAL DAILY

# నాణ్యమైన మౌలిక సదుపాయాలకు వెన్నెముకగా మెట్రాలజీ

## గీతం ఆతిథ్య ఉపన్యాసంలో జాతీయ భౌతిక ప్రయోగశాల డైరెక్టర్ ప్రొఫెసర్ ఆచంట వేణుగోపాల్



**పటాన్‌చెరు అక్షిత ప్రతినిధి.** ఒక దేశం యొక్క నాణ్యమైన మౌలిక సదుపాయాలకు వెన్నెముకగా మెట్రాలజీ నిలుస్తోందని జాతీయ భౌతిక ప్రయోగశాల (సి ఎస్ ఐ ఆర్ -ఎన్ పి ఎల్) డైరెక్టర్ ప్రొఫెసర్ ఆచంట వేణుగోపాల్ చెప్పారు.హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ సైన్స్,భౌతిక శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో 'క్వాంటం టెక్నాలజీలకు క్వాంటం మెట్రాలజీ, మెట్రాలజీ'అనే అంశంపై శుక్రవారం ఆయన ఆతిథ్య ఉపన్యాసం చేశారు.విస్తరిస్తున్న క్వాంటం టెక్నాలజీల అభివృద్ధిలో ఖచ్చితత్వ కొలత యొక్క కీలక పాత్ర,ఈ సాంకేతికతల భవిష్యత్తులో అందివచ్చే విస్తారమైన ఉపాధి అవకాశాలను డాక్టర్ వేణుగోపాల్ వివరించారు. భారతదేశంలో క్వాంటం టెక్నాలజీలను అభివృద్ధి చేయడానికి,ముందుకు తీసుకెళ్లడానికి మరిన్ని ప్రయత్నాలు అవసరమని ఆయన స్పష్టీకరించారు.జాతీయ భౌతిక ప్రయోగశాల,దాని జాతీయ బాధ్యతలు,క్షిపణుల నుంచి అంతరిక్షం వంటి వ్యూహాత్మక రంగాల వరకు ఈ సంస్థ సహకారంపై సమగ్ర అవలోకనాన్ని అందించారు.అకౌస్టిక్ గ్యాస్ థర్మోమెట్రీ,సీఎస్-ఫౌంటెన్ అటామిక్ క్లాక్,భారత ప్రామాణిక సమయం (ఐఎస్ టీ) యొక్క నిరంతర నిర్వహణతో సహా ఎన్ పీఎల్ లోని అత్యాధునిక సౌకర్యాలను కూడా ఆయన వివరించారు.జాతీయ మెట్రాలజీ సంస్థల ప్రపంచ నెట్ వర్క్ గురించి చెబుతూ,శాస్త్రీయ, సాంకేతిక పురోగతికి గుర్తించదగిన,అధిక ఖచ్చితత్వ కొలతలు అవసరమని చెప్పారు. భవిష్యత్తు మెట్రోలజీ వినియోగంలో నానోఫోటోనిక్స్ యొక్క ప్రాముఖ్యత,వీటి మూలాలు,వాటిని కనిపెట్టే పరికరాల కోసం సింగిల్-ఫోటాన్ మెట్రాలజీ,లేబుల్-ఫ్రీ సింగిల్-మాలిక్యూల్ డిటెక్షన్, ఇంటిగ్రేటెడ్ క్వాంటం సర్క్యూట్ల కోసం ఎస్ ఐ ఎన్ ఒ ఎల్ ఎన్ ఓ ఐ ప్లాట్ ఫారమ్ ల సామర్థ్యాన్ని పెంచడం అవశ్యమని ఆయన పేర్కొన్నారు.తొలుత,గీతం విశిష్ట ఆచార్యుడు ప్రొఫెసర్ బీ.వీ.ఆర్. టాటా వక్తను పరిచయం చేయగా, స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రెజా,భౌతికశాస్త్ర విభాగాధిపతి ప్రొఫెసర్ టి.విశ్వం తదితరులు అతిథిని సత్కరించారు.ఈ ఆతిథ్య ఉపన్యాస కార్యక్రమంలో పలువురు అధ్యాపకులు, పరిశోధకులు,విద్యార్థులు హాజరై, సందేహాలను అడిగి తెలుసుకున్నారు.

# హోంగార్డు అధికారులు సంక్షేమానికి జిల్లా పోలీసు శాఖ అండ



**మహబూబ్ నగర్, అక్షిత న్యూస్:** హోంగార్డు అధికారుల సంక్షేమానికి జిల్లా పోలీసు శాఖ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని జిల్లా ఎస్పీ డి.జానకి తెలిపారు. హోంగార్డ్ అధికారుల సంక్షేమ నిధుల నుండి ఎం.డి. రఫియుద్దీన్ భార్యకు జరిగిన వైద్య చికిత్స ఖర్చుల నిమిత్తం పదివేలు, బి.కంకి రెడ్డి కుమారునికి జరిగిన వైద్య చికిత్స ఖర్చుల నిమిత్తం రూ.పదివేలు ఈ రెండు వైద్య రీయింబర్స్‌మెంట్ చెక్కులను జిల్లా ఎస్పీ లబ్ధిదారులకు శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, విధి నిర్వహణలో నిబద్ధతతో పనిచేసే హోంగార్డు అధికారుల సంక్షేమం పోలీసు శాఖకు అత్యంత ముఖ్యమని, అవసర సమయంలో వారికి అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ సురేష్ కుమార్ లు నగేశ్, కృష్ణయ్య, అశోక్ కుమార్ పాల్గొన్నారు.

# సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షునిగా గోపాల్ రెడ్డి ఏకగ్రీవ ఎన్నిక





**రామన్నపేట అక్షిత ప్రతినిధి:** రామన్నపేట మండల సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షునిగా నీర్నేముల గ్రామ సర్పంచ్ కందిమల్ల గోపాల్ రెడ్డి సర్పంచ్‌లు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అదే విధంగా మండల సర్పంచ్‌ల ఫోరం ఉపాధ్యక్షునిగా ఉపాధ్యక్షులుగా వెలగపురి జనని, కోళ్ళ రామకృష్ణ, ప్రధాన కార్యదర్శిగా గంగాదేవి స్వామి, కార్యదర్శులుగా బద్దం యాదమ్మ, బంటిక శ్రీను, చిల్ల మధురవేణి, నారపాక మాధవి ఏకగ్రీవం ఎన్నుకున్నారు. ఈ ఎన్నిక కార్యక్రమంలో రామన్నపేట మండలంలోని పలువురు గ్రామ సర్పంచ్‌లు పాల్గొన్నారు. కొమ్మాయిగూడెం సర్పంచ్ మారపల్లి మల్లారెడ్డి, రామన్నపేట సర్పంచ్ గారికి సత్యనారాయణ, శోభనాధపురం సర్పంచ్ కంచి మధుసూదన్, జనం పెల్లి సర్పంచ్ బండ సరోజ అంజిరెడ్డి, ఇస్కిల్ల సర్పంచ్ పైల్ల చందన వెంకటరెడ్డి, బాచుప్పల మాధవి భూపాల్ తదితరులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల సిరిగిరెడ్డి మల్లారెడ్డి, నాయకులు గంగుల రాజిరెడ్డి జినుకల ప్రభాకర్ భక్తులకు కృష్ణ గౌడ్ జినూకల ప్రభాకర్, పూస బాలకృష్ణ నంద్యాల బిక్షం రెడ్డి మేడి రవిచంద్ర గుత్త నర్సిరెడ్డి, ఎండి జమ్మిరుద్దీన్ బొడ్డు సురేందర్రావు ఎర్ర శేకర్, ఆవుల నరసింహ, నోముల ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# క్షేమంగా గమ్యస్థానాలకు చేరడమే మనందరి లక్ష్యం

## వరంగల్ సిపి



**వరంగల్, అక్షిత బ్యూరో:** ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనలను పాటిస్తూ క్షేమంగా గమ్యస్థానాలకు చేరుకోవడమే మనందరి లక్ష్యంగా మార్చుకోవాలని వరంగల్ పోలీస్ కమిషనర్ పిలుపు నిచ్చారు. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలను పురస్కరించుకోని నగర ప్రజలకు ట్రాఫిక్ నిబంధనలతో పాటు హెల్మెట్ ప్రాదాన్యతపై అవగాహన కల్పించడం కోసం వరంగల్ ట్రాఫిక్ పోలీసుల అధ్వర్యంలో బైక్ ర్యాలీని ఏర్పాటు చేసారు.ఈ కార్యక్రమానికి వరంగల్ పోలీస్ కమిషనర్ ముఖ్య అతిధిగా హజరయి ర్యాలీ ప్రారంభించిన అనంతరం పోలీస్ కమిషనర్ సైతం అధికారులు,సిబ్బందితో కలసి హెల్మెట్లను ధరించి బైక్ ర్యాలీ లో పాల్గోన్నారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరేడ్ మైదానం నుండి ప్రారంభమైన హన్మకొండ చౌరస్తా, ములుగు రోడ్, యం.జి.యం, పోచమ్మమైదానంలోని ఎస్.ఆర్ కళాశాల వరకు కొనసాగింది. అనంతరం విధ్యార్థులతో ఏర్పాటు చేసిన సమావేశంలో పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా ప్రస్తుతం జరుగుతున్న రోడ్డు ప్రమాదాలు పెద్ద సమస్య మారిందని, ముఖ్యంగా ఈ ప్రమాదాలు వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించక పోవడమే కారణరమవుతోందని. ప్రధానం హత్యలు కన్నా రోడ్డు ప్రమాదాల కారణంగా మరణించిన వారి సంఖ్య అధికమని. పోలీసులు, ప్రభుత్వాలు ఎన్ని చర్యలు చేపడితే కొద్ది వరకు రోడ్డు ప్రమాదాలను నివారించగలం కాని వాహనదారులు తమ వ్యక్తిగత బాధ్యతగా భావించి ట్రాఫిక్ నిబంధనలను పాటించడం అవలంబిస్తే ప్రస్తుతం జరిగే రోడ్డు ప్రమాదాలకు చెక్ పెట్టగలమని, గత ఏడాది వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో జరిగిన రొడ్డు ప్రమాదాల కారణంగా 450కు పైగా మృత్యువాత పడ్డారని, అలాగే తోమ్మిడి లక్షల మంది వాహనదారులకు హెల్మెట్ ధరించని కారణంగా జరిమానాలు విధించడం జరిగిందని. ముఖ్యంగా మద్యం సేవించి వాహనం నడపటం కారణంగా వాహదారునితో పాటు ఇతరులు సైతం రోడ్డు ప్రమాదాలకు గురవుతున్నారని. ప్రతి వాహన దారుడు హెల్మెట్ ధరించాలని, మైనర్లను వాహనాలను అందజేయవద్దని, కారు నడిపే సమయంలో తప్పని సరిగా సీట్ బెల్ట్ ధరించడంతో ఇతర ట్రాఫిక్ నిబంధనలను పాటిస్తూ సురక్షితంగా మీ ఇండ్లకు చేరుకోవాలని, రోడ్డు భద్రతతో పాటు, ప్రస్తుత రోజుల్లో మత్తుపదార్థాల, సైబర్ నేరాలు సైతం ప్రస్తుతం మనందరి ముందు పెద్ద సమస్యని, యువత మత్తు పదార్థాల జోలికి పోవద్దని, వాటిని వినియోగించడం ద్వారా భవిష్యత్తు అంధకారంగా మారుతుందని, ఎవరైనా మత్తు పదార్థాలు వినియోగించిన, విక్రయించిన పోలీసులకు సమచారం ఇవ్వాలని, అలాగే సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరు అప్రమత్తం వుందాలని, తప్పుడు ప్రకటనలు, ఉచితాలు, ఉద్యోగాలు, లక్కీడ్రా, డిజిటల్ అరెస్టులను ప్రజలు నమ్మవద్దని, ఎవరైన సైబర్ నేరానికి గురైతే తక్షణమే 1930 నంబర్‌కు సమచారం అందించాలని పోలీస్ కమిషనర్ విద్యార్థులకు సూచించారు.అనంతరం ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తామని విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు.

ఈ కార్యక్రమములో ఈస్ట్ జోన్ డిసిపి అంకిత్ కుమార్, వరంగల్ ఏ.ఎస్పీ శుభం, అదనపు డిసిపిలు ప్రభాకర్ రావు,శ్రీనివాస్,సురేష్‌కుమార్, ఏసిపి సత్యనారయణ,ప్రశాంత్ రెడ్డి, సురేంద్ర,నాగయ్య, జాన్ నర్సింహులతో పాటు ట్రాఫిక్ ఇన్స్‌స్పెక్టర్లు సీతారెడ్డి,వెంకన్న,సుజాతతో పాటు నగరానికి చెందిన ఇన్స్‌స్పెక్టర్లు, ఆర్.ఐలు, ఆర్.ఎస్.ఐలు,ఎస్.ఐలు పోలీస్ సిబ్బంది, స్థానిక యువత ఈ ర్యాలీ ఉత్సహంగా పాల్గోన్నారు.

# రాష్ట్రస్థాయి చదరంగం పోటీలలో స్మార్ట్ కిడ్జ్ విద్యార్థిని ప్రతిభ



**ఖమ్మం/అక్షిత బ్యూరో :** రాష్ట్రస్థాయి చదరంగం పోటీలలో స్మార్ట్ కిడ్జ్ పాఠశాల విద్యార్థిని శన్విక కు మూడవ బహుమతి లభించింది. ఖమ్మంలోని హరిత గార్డెన్స్ లో నిర్వహించిన రాష్ట్రస్థాయి పోటీలలో శన్విక పలు రౌండ్లలో విశేష ప్రతిభ కనబరిచి తృతీయ బహుమతిని సొంతం చేసుకుంది. ఒకటవ తరగతి చదువుతున్న చిన్నారి శన్విక తొలిసారి రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొని చదరంగంలో అత్యంత ప్రతిభ కనబరిచి మూడవ స్థానంలో నిలవడం ప్రత్యేకతను సంతరించుకుంది. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణ చైతన్య శన్వికకు తృతీయ బహుమతిని అందించి అభినందించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణ చైతన్య మాట్లాడుతూ తమ పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల్లో దాగివున్న ప్రతిభను వెలికి తీసి ప్రోత్సహించడం వలన ఉన్నత స్థాయి పోటీలలో రాణించి బహుమతులు సాధించి పాఠశాల ఖ్యాతిని ఇనుమడింప చేస్తున్నారని తెలియజేశారు. చదువుతోపాటు పాఠశాల విద్యార్థులను అన్ని రంగాలలో తీర్చిదిద్దుతూ ప్రోత్సహిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య ప్రిన్సిపల్ విద్యార్థులు పాల్గొన్నారు.

# బ్రెయిన్ అన్యూరిజం స్టెంటింగ్‌తో ఖమ్మం వాసి ప్రాణాలను కాపాడాం

**ఖమ్మం ప్రెస్ క్లబ్‌లో విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించిన హైదరాబాద్ మలక్ పేట యశోద హాస్పిటల్ వైద్య బృందం**




**ఖమ్మం/అక్షిత బ్యూరో :** ఖమ్మం జిల్లాకు చెందిన ఒక మహిళ మెదడు సమస్యతో బాధపడుతూ ఉండగా ఆమె కుటుంబ సభ్యులు తమ మలక్ పేట లోని యశోద హాస్పిటల్ కు తీసుకురావడం జరిగిందని తక్షణమే స్పందించి బ్రెయిన్ అన్యూరిజం. స్టెంటింగ్ ద్వారా ఆ మహిళ ప్రాణాలను కాపాడామని హైదరాబాద్ మలక్ పేట యశోద హాస్పిటల్ వైద్యులు డాక్టర్ భరత్ కుమార్ డాక్టర్ హరి కిషోర్ లు పేర్కొన్నారు. శుక్రవారం ఖమ్మం ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు 2025 నవంబర్ 7వ తేదీన హాస్పిటల్ కు రావడం జరిగిందని వెంటనే ఎంఆర్ఐ పరీక్షలు నిర్వహించి ఆమె మెదడులో సిరిబ్రల్ అంజియొగ్రామ్ లో ఎడమవైపు సెగ్మెంట్లో చిన్న పరిమాణం విస్తృతమైన మెడ కలిగిన సాక్యులర్ అన్యూరిజం సమస్య ఉన్నట్లు నిర్ధారణ జరగగా వెంటనే ఆమె మెదడుకు శస్త్రచికిత్స నిర్వహించి ఆమె ప్రాణాలను కాపాడామని వారు పేర్కొన్నారు. తమ హాస్పిటల్ లో ఆధునిక న్యూరో ఇంటర్వెన్షనల్ మౌలిక సదుపాయాలు న్యూరో ఇమేజింగ్ సాంకేతికత బృందాలు 24చీ 7 అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. ఈ విలేకరుల సమావేశంలో వాసు కిరణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్రంలో మరో ప్రాంతీయ పార్టీకి స్కోప్ ఉంది..

**సీమల రమేష్ కురుమ..**



**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి:** తెలంగాణ జాగృతి పార్టీ మొదటి అంశంగా, విద్య వైద్యం ఫ్రీగా ఇవ్వాలి, ప్రతి మండలానికి ఒకజూనియర్ కళాశాల ఉండాలి, చదువుకున్న ప్రతి ఒక్కరికి ప్రభుత్వ ఉద్యోగం లేదా ప్రైవేట్ ఉద్యోగం తప్పకుండా కల్పించాలి, నాల్గవ అంశం వైద్యం, ప్రతి మండలానికి 50 పడకల ఆసుపత్రి పక్క నిర్మించాలి, ప్రతి మండలానికి రెండు అంబులెన్స్ వాహనాలు సిద్ధంగా ఉంచాలి జనాభా పెరుగుతుంది కాబట్టి, అంశం మహిళలకు 33 శాతం రిజర్వేషన్ చట్టసభల్లో తప్పకుండా కల్పించాలి రాజకీయంతో పాటు అన్ని రంగాలలో మహిళలకు 100కు 100% ప్రోత్సహించాలి, అన్నదాతకు కావలసిన అంశాలు ఏమిటి, కరెంటు నీళ్లు పెట్టుబడి పండించిన పంటను సకాలంలో కొనడం గిట్టుబాటు ధర కల్పించడం దళారీ వ్యవస్థను రద్దు చేయడం, అతివృష్టి అనావృష్టి వచ్చినప్పుడు ప్రకృతి వైపరీత్యాల వల్ల రైతుకు పంట నష్టం జరిగితే ఇన్సూరెన్స్ వచ్చే విధంగా అమలు చేయాలి రైతులకు మంచి మార్కెట్ యార్డ్ లు ప్రభుత్వమే కట్టించి ఇవ్వాలి, అంశం పేదవాడికి మధ్యతరగతి వాడికి తినడానికి తిండి కట్టుకోవడానికి బట్ట ఉండడానికి ఇల్లు ఈ అంశాలకు తప్పకుండా మన పార్టీ ప్రాధాన్యత ఇవ్వాలి, గ్రామాలలో 10 తరగతి నుండి డిగ్రీ చదివిన యువతకు బ్యాంకులు సర్టిఫికెట్ పెట్టుకొని లోన్స్ ఇవ్వాలి, దీనివల్ల గ్రామాలలో యువత ఆర్థిక పరిపుష్టిగా తయారు అవుతారు పట్టణాలకు ఆదర్శంగా నిలుస్తారు, అంశం కులాలపరంగా, జనాభా దామాషా ప్రకారం ప్రతి ఒక్క కులానికి రాజకీయంగా అవకాశం కల్పించాలి చట్టసభల్లో అన్ని కులాలకు సంబంధించిన వ్యక్తులు ఉండాలి తెలంగాణ జాగృతి పార్టీ నుంచే మొదలు కావాలి, బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ అందరికీ రాజకీయంగా సమాన హక్కులు దక్కాలి అవకాశాలు రాకుంటే ఎప్పుడు ధర్నాలు రాస్తా రోకోలు, అల్లర్లు, అలజడులు రగులుతూనే ఉంటాయి . వీటన్నిటికీ పులిస్టాప్ పెట్టాలంటే జాగృతి కొత్త ఒరవడికి శ్రీకారం చుట్టాలి కవితక్క నాయకత్వంలో తెలంగాణ గడ్డపైన పురుడు పోసుకుంటున్న కొత్త పార్టీ 100 సంవత్సరాల చరిత్ర సృష్టించాలంటే అక్క పేరు భారతదేశం మొత్తం మారు మ్రోగాలంటే కులాల వారిగా సమన్యాయం ఒక్కటే మార్గం, అక్క గుండె ధైర్యానికి, మనమందరం మనోధైర్యాన్ని ఇచ్చి ముందుకు స్వాగతిద్దాం అని ఒక ఆడపులి ప్రభంజనం ను తెలంగాణ సమాజం కళ్లారా చూడాలి అది కవితక్క తో సాధ్యం అవుతుందని తెలంగాణ జాగృతి షాద్నగర్ నియోజకవర్గం ఇంచార్జ్ సీమల రమేష్ కురుమ తెలియజేశారు.

# నెక్కొండ మాంటిసోరి హై స్కూల్‌లో వైభవంగా సంక్రాంతి సంబరాలు

**తెలుగు సంస్కృతిని చాటిచెప్పిన విద్యార్థుల ప్రదర్శనలు**

**ప్రత్యేక చొరవ చూపిన పాఠశాల యాజమాన్యం**





**నర్సంపేట అక్షిత ప్రతినిధి :** నెక్కొండ పట్టణంలోని మాంటిసోరి హై స్కూల్ ఆవరణలో సంక్రాంతి వేడుకలు అంబరాన్నంటాయి. విద్యార్థులకు మన సంస్కృతీ సంప్రదాయాల పట్ల అవగాహన కల్పించడమే ధ్యేయంగా పాఠశాల యాజమాన్యం శుక్రవారం ఈ సంబరాలను అత్యంత వైభవంగా నిర్వహించింది. భోగి మంటలు, రంగురంగుల ముగ్గులు, గాలిపటాల పోటీలతో పాఠశాల ప్రాంగణం పండుగ శోభను సంతరించుకుంది.

ఈ వేడుకల్లో మాంటిసోరి విద్యాసంస్థల డైరెక్టర్లు డాక్టర్ ఆనంద రావు, తాటిపర్తి అంజన్ రెడ్డి పాల్గొని విద్యార్థులను ఉత్సాహపరిచారు. విద్యాబోధనతో పాటు విద్యార్థులను నైతిక విలువలు, సంప్రదాయాల వైపు మళ్లించడంలో మాంటిసోరి యాజమాన్యం నిరంతరం ముందుంటుందని వారు పేర్కొన్నారు. హరిదాసు వేషధారణలు, గంగిరెద్దుల విన్యాసాలు పండుగ వాతావరణానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

హెడ్‌మాస్టర్ కొత్త మధుకర్ రెడ్డి మాట్లాడుతూ.. సంక్రాంతి వంటి పండుగలు మన మూలాలను గుర్తు చేస్తాయని, విద్యార్థులు వీటి ప్రాముఖ్యతను తెలుసుకోవాలని సూచించారు. విద్యార్థుల్లోని ప్రతిభను గుర్తించి ప్రోత్సహించడానికి యాజమాన్యం పలు పోటీలు నిర్వహించి బహుమతులు అందజేసింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# ముగ్గులు వేసిన మహిళలను అభినందించిన మంత్రి

**బహుమతులు ప్రధానం చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్**



**హుస్నాబాద్ అక్షిత ప్రతినిధి:** హుస్నాబాద్ మార్కెట్ యార్డులో సంక్రాంతి సందర్భంగా హుస్నాబాద్ నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన ముగ్గుల పోటీల ఫైనల్ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి పొన్నం ప్రభాకర్. మహిళలు వేసిన ముగ్గులను పరిశీలించి అభినందించారు. అనంతరం ముగ్గుల పోటీలో విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. రోడ్ సేఫ్టీ పై రోడ్డు నిబంధనలు పాటించాలని వేసిన ముగ్గు వేసిన హుస్నాబాద్ కి చెందిన కొంపల్లి మౌనిక ను ప్రత్యేక అభినందించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ హైమవతి సిపి రష్మీ పెరుమాళ్ మంత్రి పొన్నం ప్రభాకర్ సతీమణి మంజుల గ్రంథాలయ సంస్థ చైర్మన్ లింగమూర్తి, మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతి రెడ్డి వైస్ చైర్మన్ బంక చందు ఆర్డీవో లు ఇతర ముఖ్య నేతలు అధికారులు పాల్గొన్న కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ సంక్రాంతి పండుగ సందర్భంగా ఏడు మండలాల్లోని 173 గ్రామాల్లో మూడవ తేదీ ముగ్గుల పోటీలు పెట్టడం జరిగింది. అందులో ఐదుగురిని గుర్తించి వారికి ప్రైజ్ ఎంపిక చేయడం జరిగిందని ఈరోజు ఏడు మండలాలు ,టౌన్ నుండి 45 మందికి ముగ్గుల పోటీలు పెట్టడం జరిగింది 42 మంది పాల్గొన్నారని తెలిపారు. హుస్నాబాద్ కరీంనగర్ ,హుజూరాబాద్ ఆర్డీవోలు వారే స్వయంగా పరిశీలించి ముగ్గులను పరిశీలించారు. వారే విజేతలను ఎంపిక చేశారు. మన సంస్కృతి సంప్రదాయాల్లో ముగ్గులు ఒక భాగం. నేటి తరం ముగ్గులు వేయడం మర్చిపోతున్నారని మంత్రి అన్నారు.

# కత్రం ఫౌండేషన్ ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలు

**కత్రం ప్రీమియర్ లీగ్ 4 క్రికెట్ పోటీలో**

**కత్రం శ్రీకాంత్ రెడ్డి సేవలు కొనియాడలేనివి**

**సీనియర్ వైద్యులు డాక్టర్ జాస్తి సుబ్బారావు మాజీ సర్పంచ్ ఎర్నేని**



**కోదాడ అక్షిత ప్రతినిధి:** క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు శరీర ధృఢత్వాన్ని పటిష్టంగా ఉంచటానికి తోడ్పడతాయని సీనియర్ వైద్యులు డాక్టర్ జాస్తి సుబ్బారావు మాజీ సర్పంచ్ ఎర్నేని వెంకటరత్నం బాబు అన్నారు. శుక్రవారం కత్రం ఫౌండేషన్ ఆధ్వర్యంలో బైపాస్ లో గల గ్రౌండ్ లో కత్రం ప్రీమియర్ లీగ్ 4 క్రికెట్ పోటీలను కత్రం ఫౌండేషన్ సభ్యులు ఏర్పాటు చేసినారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సీనియర్



వైద్యులు డాక్టర్ జాస్తి సుబ్బారావు, ఎర్నేని వెంకటరత్నం బాబు, డీఎస్పీ శ్రీనివాసరెడ్డి, రాజమోహన్ రెడ్డి, ముత్తవరపు పాండురంగారావు లు ముఖ్య అతిథులుగా పాల్గొని క్రికెట్ టోర్నమెంట్ ని ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ కత్రం శ్రీకాంత్ రెడ్డి అభిజ్ఞా రెడ్డి లు ఇతర దేశాలలో ఉంటూ సొంత గ్రామానికి, సొంత నియోజకవర్గానికి సేవ చేయాలనే సంకల్పంతో కత్రం ఫౌండేషన్ ఏర్పాటుచేసి గత మూడు సంవత్సరాలు క్రికెట్ పోటీలను విజయవంతంగా పూర్తి చేసుకొని నాలుగో సంవత్సరంలోకి అడుగుపెట్టినందుకు కత్రం ఫౌండేషన్ వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కత్రం ఫౌండేషన్ ఆధ్వర్యంలో క్రీడల్లో కాకుండా విద్యపై ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ఎంతోమంది చదువుకు బాసటగా నిలిచి వారిని ఉన్నత శిఖరాలు అధిరోహించటానికి ఫౌండేషన్ ఎనలేని కృషి చేస్తుందని కొనియాడారు. కత్రం ఫౌండేషన్ ఆధ్వర్యంలో హెల్త్ మొబైల్ వ్యాన్ ఏర్పాటుచేసి దాంట్లో డాక్టర్లను హెల్త్ సిబ్బందిని ఏర్పాటుచేసి గ్రామాలలో ఎంతోమందికి ఆరోగ్య విషయంలో బాసటగా నిలుస్తున్నారని అన్నారు.కత్రం విద్యా చేయూత కార్యక్రమంలో భాగంగా హైదరాబాదులో ఎంబిబిఎస్ మూడో సంవత్సరం చదువుతూ ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న మెడికల్ విద్యార్థి పిడమర్తి రంజిత్ కు రూ.25 వేల ఆర్థిక సాయం చెక్కును అందించారు. అలాగే ఇటీవల ఇండో-నేపాల్ గేమ్స్ లో గోల్డ్ మెడల్ సాధించిన వడ్డేబోయిన సతీష్ కుమార్, జాతీయస్థాయి మాస్టర్ ఆర్ట్ పోటీల్లో గోల్డ్ మెడల్ సాధించిన మేళ్లచెరువు కార్తీక్ రాజును సన్మానించారు. ఈ కార్యక్రమంలో కోదాడ సీఐ శివ శంకర్ నాయక్, పి. సత్తిబాబు, , కృష్ణారెడ్డి, కృష్ణాపురం సర్పంచ్ జ్ఞానెందర్ రెడ్డి, విశ్రాంత ఉపాధ్యాయులు, ముత్తవరపు రామారావు, వీరారెడ్డి, కత్రం చారిటబుల్ ఫౌండేషన్ ప్రతినిధులు కత్రం కిరణ్ రెడ్డి, బుడిగ రామాంజనేయులు, ముడియాల సత్యనారాయణ, వేనేపల్లి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచులందరూ రెవెన్యూ డివిజన్

# సాధనకై సహకరించాలి

**జేఏసీ చైర్మన్ వకులాభరణం**

**చేర్యాల అక్షిత ప్రతినిధి:** చేర్యాల పట్టణం, చేర్యాల, కొమురవెల్లి , మద్దూరు, దూల్మిట్ట మండలాలతో కూడిన రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయాలని చేర్యాల ప్రాంత ప్రజలకు నిత్యం పాలనాపరంగా, వ్యాపార పరంగా, అభివృద్ధి పరంగా, చేర్యాల ప్రాంత ప్రజల సౌకర్యాల పరంగా ఎదురవుతున్న ఇబ్బందులను తగ్గించాలని చేర్యాల ప్రాంత అభివృద్ధిని కోరుతూ చేర్యాలను రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయాలని గత పది సంవత్సరాలుగా ఇక్కడి ప్రాంత ప్రజలు పార్టీలకతీతంగా జేఏసీగా ఏర్పడి పోరాడుతున్నప్పటికీ ప్రభుత్వం చేర్యాల ప్రాంతం పైన దృష్టిని సారించి రెవెన్యూ డివిజన్ గా ప్రకటించకపోవడం దురదృష్టకరమని ఇప్పటికైనా ప్రభుత్వం చేర్యాల ప్రాంతంపై చిన్నచూపు చూపకుండా పెద్ద మనసుతో చేర్యాల ను రెవెన్యూ డివిజన్ గా ప్రకటించాలని చేర్యాల రెవెన్యూ డివిజన్ సాధన జేఏసీ చైర్మన్ వకుళాభరణం నరసయ్య పంతులుగారు ప్రభుత్వాన్ని చేర్యాల ప్రాంత ప్రజల పక్షాన కోరడం జరిగింది. శుక్రవారం చుంచనకోట గ్రామంలో నూతనంగా ఎన్నికైన సిపిఎం సర్పంచ్ గొర్రె శ్రీనివాస్ తమ



గ్రామపంచాయతీ బాడీ సమావేశంలో చేర్యాల ప్రాంతాన్ని రెవెన్యూ డివిజన్ గా ఏర్పాటు చేయాలనే ఎజెండాతో తీర్మానించి తీర్మాన పత్రాలను చేర్యాల రెవెన్యూ డివిజన్ సాధన జేఏసీ చైర్మన్ వకుళాభరణం నరసయ్య పంతులు కి అందించడం జరిగింది. ఈ సందర్భంగా వకుళాభరణం నరసయ్య పంతులు సర్పంచ్ గా ఎన్నికైన గొర్రె శ్రీనివాస్ ను, గుర్జకుంట గ్రామ సర్పంచ్ కాశెట్టి పాండు ని సన్మానించడం జరిగింది. అనంతరం వాకులాభరణం మాట్లాడుతూ చేర్యాల ప్రాంతాన్ని రెవెన్యూ డివిజన్ గా ప్రభుత్వము వెంటనే ప్రకటించాలని రెవెన్యూ డివిజన్ అంశాన్ని నూతనంగా ఎన్నికైన మన ప్రాంత సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు పార్టీలకతీతంగా మంచి మనసుతో మన చేర్యాలను అభివృద్ధి చేసుకోవాలని దృక్పథంతో వెంటనే చేర్యాలను రెవెన్యూ డివిజన్ గా ఏర్పాటు చేసి ప్రకటించాలని తీర్మానాలను చేయించాలని కోరడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కొంగరి వెంకట మావో, మండల కార్యదర్శి బండ కింది అరుణ్ కుమార్, తుప్పర్తి రాజు, నంగి మైసయ్య, ఉప్పల రాములు, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## శబరికి బయలుదేరిన అయ్యప్ప స్వాములు



**రామన్నపేట అక్షిత ప్రతినిధి:** రామన్నపేట మండలం ఇస్కిల్ల గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. హరిహర పుత్రుడు మణికంఠని మండల దీక్షను అత్యంత భక్తిశ్రద్ధలతో పూర్తి చేసుకున్న అయ్యప్ప స్వాములు శబరిమల క్షేత్ర దర్శనానికి శుక్రవారం బయలుదేరి వెళ్లారు. గురుస్వామి రాపర్తి గణేష్ గురుస్వామి ఆధ్వర్యంలో ఈ యాత్ర ప్రారంభమైంది. ఇస్కిల్ల గ్రామంలో అయ్యప్ప స్వాములు శబరిమల క్షేత్ర దర్శనానికి బయలుదేరారు.శబరిమల క్షేత్ర దర్శనానికి బయలుదేరిన స్వాములు శ్రీను గురుస్వామి, నవీన్ గురుస్వామి, సైదులు గురుస్వామి, యాదగిరి, రవి,విజయ్ , కుమార్,మల్లేష్,మహేష్,సాయికుమార్, ఉదయ్ తదితరులు స్వాములు శబరిమల యాత్ర బయలుదేరారు

## విద్యార్థులకు క్రీడా దుస్తుల పంపిణీ






**కొండమల్లేపల్లి,అక్షిత ప్రతినిధి:** కొండమల్లేపల్లి మండల పరిధిలో గల స్థానిక సోలిడార్ తెలంగాణ బదిరుల ఆశ్రమ పాఠశాలకు కె.ఎం.పి హెల్పింగ్ హాండ్స్ ఆధ్వర్యంలో జి సాదానందం ఆర్థిక సహకారం తో విద్యార్థిని విద్యార్థులకు శుక్రవారం క్రీడా దుస్తులు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా కేఎంపి హెల్పింగ్ హాండ్స్ నిర్వాహకులు మాట్లాడుతూ సోలిడార్ తెలంగాణ బదిలీల పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు వివిధ క్రీడలలో ప్రతిభావంతులై ఉత్తమ అవార్డులు పొందిన సందర్భాలు ఉన్నాయి అన్నారు.ఇలాంటి విద్యార్థులను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో క్రీడా దుస్తులను పంపిణీ చేశామన్నారు. ఈ సందర్భంగా క్రీడా దుస్తుల దాత జై మారుతి బెంగళూరు బేకరీ నిర్వాహకు లు జి సదానందం గారిని పాఠశాల నిర్వాహకులు అభినందించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో కెఎంపి హెల్పింగ్ హాండ్స్ నిర్వాహకులు ఏరుకొండ రాము,కూన భానుచందర్, పాఠశాల నిర్వాహకులు దార్ల భాస్కర్, భూతరాజు భరత్ కుమార్, నాగార్జున రెడ్డి, నెల్లికంటి గోపి,వసుకుల పరమేష్, లచ్చిరాం, సురేష్,చంద్రయ,వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## అంబరాన్నంటిన ముందస్తు సంక్రాంతి సంబరాలు



**నడిగూడెం, అక్షిత న్యూస్:** మండల కేంద్రంలోని శ్రీ సాయి పబ్లిక్ స్కూల్లో నిర్వహించిన ముందస్తు సంక్రాంతి వేడుకలు అంబరాన్నంటాయి.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ మహేష్, ప్రిన్సిపాల్ సులోచన లు మాట్లాడుతూ.. ప్రతి విద్యార్థి మన సంస్కృతి సాంప్రదాయాలపై అవగాహనా కలిగి ఉండటం తో పాటు గౌరవించాలని సూచించారు. సంక్రాంతి పండుగ తో పల్లెలన్ని పరవశించిపోతాయని అన్నారు. పల్లెటూరుని తలపించేలా విద్యార్థుల వేసిన హరిదాసు, గోదాదేవి, రైతన్న, సోదమ్మ, శ్రీనివాసుడు,వేషదారణ అందరిని ఆకట్టుకుంది, విద్యార్థుల ఏర్పాటు చేసిన ఎడ్ల బండి, గుడిసె చూపరులను మంత్రముగ్దులని చేసింది.ఒక్కరోజు లో మూడు రోజుల పండుగ ను భోగి, మకర సంక్రాతి, కనుమ పండుగలను కళ్లకు కట్టినట్లు చూపించారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ఉపాధ్యాయులు సైదులు, రాంబాబు, సిరాజ్,లక్ష్మి, మల్లిక, రజియా,వీరకుమారి, భవాని, నిషి త, సాజిదా,నాగమణి, స్వప్న,శిరీష, జ్యోతి, విజయ,విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## స్టేట్ ఫస్ట్ సాధించిన క్రిష్ణవేణి విద్యార్థి శరణ్ తేజ్



**రామన్నపేట అక్షిత ప్రతినిధి:** కామారెడ్డిలో గత మూడు రోజులుగా నిర్వహించిన రాష్ట్ర స్థాయి సైన్స్ ఫేర్ లో మండల కేంద్రంలోని క్రిష్ణవేణి టాలెంట్ విద్యార్థి వి.శరణ్ తేజ్ తన అత్యుత్తమ విజ్ఞాన ప్రదర్శన తో రాష్ట్ర స్థాయి ప్రథమ బహుమతి సాధించినట్లు పాఠశాల కరెస్పాండెంట్ గంగుల నరేందర్ రెడ్డి తెలిపారు. గ్రీన్ ఎనర్జీ జూనియర్ విభాగంలో శరణ్ తేజ్ చేసిన ప్రదర్శన అందరినీ విశేషంగా ఆకట్టుకొని రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచినట్లు ఆయన తెలిపారు. రాష్ట్ర స్థాయి ప్రథమ బహుమతి పొందిన శరణ్ తేజ్ ను, గైడ్ టీచర్ పి.మురళి ని కామారెడ్డి ఎమ్మెల్యే కె. వెంకట రమణ రెడ్డి తో పాటు పలువురు రాష్ట్ర స్థాయి నేతలు, అధికారులు అభినందించి బహుమతి అందజేసినట్లు ఆయన తెలిపారు. రాష్ట్ర స్థాయి ప్రథమ స్థానంలో నిలిచిన విద్యార్థి శరణ్ తేజ్ ను పాఠశాల ప్రిన్సిపాల్ బి. యాదగిరి, అకాడమిక్ డైరెక్టర్ జె. మణి, పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు.

## గ్రామ సభలో అధికారులు డుమ్మా...



**మహాదేవపూర్,అక్షిత ప్రతినిధి:** మహాదేవపూర్ మండలం కాళేశ్వరం గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచి వెన్నపరెడ్డి మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం గ్రామసభ నిర్వహించి పలు సమస్యలపై తీర్మానం చేశారు.గ్రామపంచాయతీ తరుపున అన్ని శాఖల అధికారులకు ఆహ్వానం పంపించినప్పటికీ కొన్ని శాఖలకు సంబంధించిన అధికారులు మాత్రమే హాజరు అయ్యారు. ఈ గ్రామసభలో ముఖ్యమైన సమస్యలు ఫారెస్టు, ఎండోమెంటు, పోలీసు శాఖలకు సంబంధించిన అంశాలపై తెలిపేందుకు వచ్చిన గ్రామస్తులకు అధికారులు గైర్హాజరు కావడంతో నిరాశే మిగిలింది. దీంతో వారు అసహనం వ్యక్తం చేశారు.

ఈ గ్రామ సభలో తీర్మానం చేయాల్సిన కీలకమైన అంశాలు ఫారెస్టు భూమి కబ్జాకు గురైనటువంటి అంశం, గోదావరి రహదారి పై ట్రాఫిక్ ఇబ్బందులు,ఆలయానికి సంబంధించిన పలు కీలకమైన అంశాలపై చర్చించే అవకాశం లేకుండా పోయింది. ఈ కార్యక్రమంలో పలు శాఖల అధికారులు,ఉపసర్పంచి, వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## గణేశ్వరం పాఠశాలలో ముగ్గుల పోటీలు



**ఖమ్మం/అక్షిత బ్యూరో :** ఖమ్మం జిల్లా రఘునాథపాలెం మండలం గణేశ్వరం ప్రభుత్వ పాఠశాలలో సంక్రాంతి పండుగ సందర్భంగా విద్యార్థులకు ముగ్గులు పోటీలు నిర్వహించినారు. గెలుపొందిన వారికి బహుమతు లు ప్రధానం చేశారు.ఈ కార్యక్రమానికి న్యాయ నిర్ణీతగా అంగన్వాడి టీచర్ కౌసల్య రాధా వ్యవహరించారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు విజయ్ పాషా ఎల్ గోపాలరావు వెంకటేశ్వరరావు విజయలక్ష్మి పిల్లలు సంతోషంగా తెలుగు సాంప్రదాయాలకు అనుగుణంగా ముగ్గులు వేశారు. సంస్కృతి సాంప్రదాయాలు కాపాడే విధంగా పాఠశాలల్లో పండగలు జరపటం అభినందనీయమని తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.

# శ్రీ సరస్వతీ విద్యా మందిర్‌లో ఘనంగా ముందస్తు సంక్రాంతి సంబరాలు



**ఆర్మూర్,అక్షిత ప్రతినిధి:** ఆర్మూర్ పట్టణంలోని శ్రీ సరస్వతీ విద్యా మందిర్ పాఠశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు సంప్రదాయ వస్త్రాలు ధరించి పాఠశాల ఆవరణాన్ని పండుగ వాతావరణంతో నింపారు.

రంగురంగుల ముగ్గులు, గొబ్బెమ్మల అలంకరణలు, పుస్తకాల ప్రదర్శనతో పాటు స్వదేశీ ఉత్పత్తులు, వ్యవసాయానికి సంబంధించిన వస్తువుల ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. విద్యార్థులు తమ సృజనాత్మకతను ప్రతిబింబించేలా ఈ కార్యక్రమాలను నిర్వహించారు.

ఈ సందర్భంగా మేనేజ్మెంట్ సభ్యులు భానుతేజ్, అభిమన్యు మరియు ప్రధానాచార్యులు వినోద్ కుమార్ మాట్లాడుతూ, "సంక్రాంతి పండుగ మన భారతీయ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక. ఈ వేడుకల ద్వారా విద్యార్థులు మన ఆచారాలను తెలుసుకుని, తరతరాలకు వాటిని అందించే బాధ్యతను నేర్చుకుంటున్నారు" అని తెలిపారు.

పాఠశాలలో నిర్వహించిన కోలాటం నృత్యాలు, జానపద గీతాలు, కవితా పఠనం, బోగి మంటల ప్రాముఖ్యతపై వివరణలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. కార్యక్రమం విజయవంతంగా ముగిసినట్లు నిర్వాహకులు తెలిపారు.

వేడుకల్లో పాల్గొన్న చిన్నారులు తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తూ, "ఇలాంటి పండుగలను పాఠశాలలో స్నేహితులతో కలిసి జరుపుకోవడం చాలా ఆనందంగా ఉంది" అని అన్నారు.

ఈ కార్యక్రమానికి జిల్లా కార్యదర్శి రవినాథ్, మేనేజ్మెంట్ సభ్యులు భానుతేజ్, అభిమన్యు, ప్రధానాచార్యులు వినోద్ కుమార్, మాతాజీలు శైలజ, లత, మంజుల, సింధూజ, వనిత, స్వరూప, సంధ్య, ప్రియాంక, మానస ప్రియాంక, సాయి ప్రియా, ప్రసన్న, లతిక తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# కాంతరెడ్డి ఆశయ సాధనకు కృషి చేయాలి: సిపిఎం



**అక్షిత న్యూస్ మునగాల:** మునగాల పరగానసిపిఎం సీనియర్ నాయకులు కామ్రెడ్ ఉప్పుల కాంతారెడ్డి కమ్యూనిస్టు పార్టీకి అందించిన సేవలు మరువలేనివని సిపిఎం పార్టీ గ్రామ శాఖ కార్యదర్శులు గడ్డం వినోద్,కిన్నెర వెంకన్న అన్నారుశుక్రవారం మండల కేంద్రంలోని స్థానిక అండర్పాస్ ఫ్లై ఓవర్ బ్రిడ్జి నందు కాంతారెడ్డి మూడవ వర్ధంతి సభను నిర్వహించారుఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, తుదిశ్వాస విడిచే వరకు పార్టీ ప్రజాసంఘాల బలోపేతానికి ఆయన ఎంతో కృషి చేశారని కొనియాడారు. మునగాల పరగణాలో కమ్యూనీస్టు పార్టీ చరిత్రను అజేయంగా నిలిపారని గుర్తు చేశారు.సుమారు ఆరు దశాబ్దాల పాటు పార్టీకి అంకితమై పనిచేశారని చెప్పారు.ఎన్ని నిర్బంధాలు ఎదురైనప్పటికి మొక్కపోని ధైర్యంతో ఎత్తిన పార్టీజండాను దించకుండా ముందుకు సాగారని గుర్తుచేశారు.పార్టీ ఉమ్మడి జిల్లా కమిటీ సభ్యులుగా,రైతుసంఘం రాష్ట్ర కమిటీ సభ్యులుగా,పార్టీ కోదాడ డివిజన్ కార్యదర్శిగా సుదీర్ఘ కాలం పనిచేశారని చెప్పారు,పదిసంవత్సరాల పాటు మునగాల సర్పంచ్గా,ఇరవై సంవత్సరాలు మునగాల సింగిల్ విండో చైర్మన్ గా,ఐదుదశాబ్దాల పాటు మునగాల లిఫ్టు చైర్మెన్ గా పనిచేసి ఉమ్మడి జిల్లాలో అన్ని పార్టీల వారికి సుపరిచుతులుగా వున్నారని తెలిపారు.ఆయన ఆశ య సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపు నిచ్చారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయ కులు మునగాల పిఎసిఎస్ మాజీ చైర్మన్ కందిబండ సత్యనారాయ ణ,బిఆర్ఎస్ గ్రామ శాఖ అద్యక్షు లు ఉడుం కృష్ణ, సిపిఐ నాయకులు సిహెచ్ సీతారాం, మునగాల గ్రామ ఉప సర్పంచ్ కాసర్ల వెంకట్,వార్డు మెంబర్లు దేవరం శ్రీనివాస రెడ్డి, వల్లోజు వసంత కుమార్, ఏఐఎస్ఎఫ్ నాయకులు జి శివ, ఎం యశ్వంత్, ముస్తఫా, సిపిఎం పార్టీ నాయకులుగడ్డం వెంకటేశ్వర్లు, ఇటికాల వెంకయ్య,గడ్డం వెంకన్న, గడ్డం లింగయ్య, తదితరులుపాల్గొన్నారు

# తెలంగాణ గ్రామ పాలన ఆఫీసర్స్ యూనియన్ నూతన కమిటీ ఎన్నిక

### జిల్లా అధ్యక్షులుగా మన్నే గురుమూర్తి,జిల్లా ప్రధాన కార్యదర్శిగా చిమట వీరబాబు



**ఖమ్మం /అక్షిత బ్యూరో :** తెలంగాణ గ్రామ పాలన ఆఫీసర్స్ యూనియన్ ఖమ్మం జిల్లా కమిటీ సర్వసభ సమావేశం టీఎన్జీవోస్ ఫంక్షన్ హాల్ లో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ నాగుల్ మీరా ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు నిర్వహించారు. అనంతరం కమిటీలను నియమించారు.ఇట్టి కమిటీ ని ట్రెస్సా జిల్లా అధ్యక్షులు తుంబూరి సునీల్ కుమార్ రెడ్డి ప్రకటించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు జేఏసీ చైర్మన్ గుంటుపల్లి శ్రీనివాస్ ట్రెసాజిల్లా అధ్యక్షులు తుంబురు సునీల్ రెడ్డి రాష్ట్ర ఉపాధ్యక్షులు కారుమంచి శ్రీనివాసరావు టీఎన్జీవోస్ రాష్ట్ర కార్యదర్శి జయపాల్ ట్రేసా రాష్ట్ర కోశాధికారి బొగ్గవరపు వెంకటేశ్వరరావు త్రెసా జిల్లా ప్రధాన కార్యదర్శి కన్నేటి వీర వెంకట ప్రసాద్ మహిళా విభాగం వసంత టిజిపిఓఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ నాగుల్ మీరా రాష్ట్ర ఉపాధ్యక్షులు శీలం వెంకటేశ్వర్లు ట్రెసా జిల్లా బాధ్యులు మలీద వెంకట్ అజీజ్ లు పాల్గొన్నారు.

నూతన కమిటీ జిల్లా అధ్యక్షులుగా మన్నే గురుమూర్తి జిల్లా ప్రధాన కార్యదర్శి గా చిమట వీరబాబు కోశాధికారిగా షేక్ జమాల్ వర్కింగ్ ప్రెసిడెంట్ గా షేక్ అన్వర్ పాషా బానోతు రవికుమార్ మహిళా అధ్యక్షరాలుగా మాటూరి మమత తూమాటి శైలజ అసోసియేట్ అధ్యక్షులు నెల్లూరి లవన్ కుమార్ జిల్లా ఉపాధ్యక్షులు గా కొండబాల వెంకటేశ్వర్లు ఆరెపుల రమేష్ సింగిరెడ్డి దయాకర్ రెడ్డి తేజవత్ కేసియా చంద్రన్న గౌడ్ మెంటం శ్రీను మానుకొండ సంపత్ కుమార్ ఆంగోతు ఉపేందర్ వడ్డే బోయిన ఉపేందర్.సహాయ కార్యదర్శిలుగా తిరుమల శెట్టి శ్రీనివాస్ గుడిపాటి బాలకృష్ణ బానోతు వీరన్న తురక వీరభద్రం తురక కోటయ్య దొబ్బల చంద్రశేఖర్ జంగాల శ్రీనివాస్ షేక్ పాషా మహిళా ఉపాధ్యక్షులు పడిగెల హైమావతి నేరేటి శారద బొబ్బ యశోద కుంజ రాదా మహిళ కార్యదర్శులు కేతమ్మ పెద్దల నాగవాణి దోమల అనిత బానోతు విజయలక్ష్మి రంగమ్మ జిల్లా రమణ ఆర్గనైజింగ్ సెక్రటరీస్ మూడు శ్రీనివాస్ మూర్తి నాగరాజు కాక వెంకటేశ్వర్లు బానోత్ నర్సింగ్ నాయక్ షేక్ నాగుల్ మీరా షేక్ జానీ 7కొండబోయిన తిరుమల్ రావు సిలువేరు నరేష్ కల్చరల్ సెక్రటరీస్ గా రెంటాల బిక్షం పగిడి కత్తిలా వీరబాబు సూర్యదేవర సుధాకర్ స్పోర్ట్స్ సెక్రటరీస్ గా మోదుగు వీరబాబు ఆవుల నాగార్జున రెడ్డి కె భూపతి రావు మహిళా విభాగం మహిళా అధ్యక్షురాలు జిల్లా కార్యవర్గ సభ్యులు పోతన బోయిన నరసింహారావు పాలపాటి శ్రీను పద్మ శారద రమాదేవి షేక్ మస్తాన్ ఇస్తారి భూక్య విజయలక్ష్మి ఎం చంద్రకళ శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.



# పాఖాల కాలువలకు రబీ సాగునీరు విడుదల

### రూ. 130 కోట్లతో కాలువల ఆధునికీకరణ

### ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి





**నర్సంపేట అక్షిత ప్రతినిధి :** నర్సంపేట నియోజకవర్గం ఖానాపూర్ మండలంలోని పాఖాల సరస్సు తూముల గేట్లను ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి శుక్రవారం ఎత్తి రబీ పంటల సాగు కోసం నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రైతు కళ్లలో ఆనందం చూడటమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, అన్నదాతలు ఆత్మగౌరవంతో బతికేలా కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. సాగునీటి సరఫరాకు ఎలాంటి ఆటంకం కలగకుండా ఇప్పటికే ప్రత్యేక నిధులతో కాలువల్లోని గుర్రపుడెక్క, చెత్తాచెదారాన్ని తొలగించినట్లు తెలిపారు. సాగునీటి వ్యవస్థను శాశ్వతంగా ప్రక్షాళన చేసేందుకు రూ. 130 కోట్లతో కాలువల లైనింగ్ పనులు చేపట్టనున్నట్లు వెల్లడించారు. మే నెల నుంచే పనులు ప్రారంభించి, వర్షాకాలం లోపు 60 శాతం పూర్తి చేస్తామని, మిగిలిన పనులను వచ్చే ఏడాది రబీ నాటికి ముగించి చివరి ఆయకట్టు వరకు సమృద్ధిగా నీరందిస్తామని స్పష్టం చేశారు. రైతన్న సంక్షేమమే ధ్యేయంగా తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తోందని, నియోజకవర్గంలో ప్రతి ఎకరాకు సాగునీరు అందించే వరకు విశ్రమించబోనని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, నీటిపారుదల శాఖ అధికారులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# పట్టణంలో ట్రాఫిక్ నిబంధనలో కచ్చితంగా పాటించాలి

### ట్రాఫిక్ ఎస్ఐ డి. శ్రీనివాస్

### ట్రాఫిక్ ఎస్ఐని మర్యాదపూర్వంగా కలిసిన బిజెపి శ్రేణులు

**హుస్నాబాద్ అక్షిత ప్రతినిధి:** హుస్నాబాద్ పట్టణంలో ట్రాఫిక్ నియమ నిబంధనలు కచ్చితంగా పాటించాలని నూతన ట్రాఫిక్ ఎస్ఐ డి శ్రీనివాస్ అన్నారు.

హుస్నాబాద్ కు నూతనంగా ఏర్పడిన ట్రాఫిక్ పోలీసు స్టేషన్ కు మొదటి సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ,దండు శ్రీనివాస్ ని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసిన బిజెపి మున్సిపల్ మాజీ కౌన్సిలర్ దొడ్డి శ్రీనివాస్ బిజెపి మండల అధ్యక్షుడు భూక్య సంపత్ నాయక్ పట్టణ మాజీ ప్రధాన కార్యదర్శి రాయికుంట చందు బిజెపి సీనియర్ నాయకులు పోలోజు రవీందర్ బీజేవైఎం సిద్దిపేట జిల్లా అధికార ప్రతినిధి పెందోట భూశంకర్ బీజేవైఎం పట్టణ ప్రధాన కార్యదర్శి ఎర్రోజు సాయి కృష్ణ అనంతరం

హుస్నాబాద్ పట్టణ ట్రాఫిక్ సమస్యలు పరిష్కారానికి వాహనదారుల భద్రతకు ట్రాఫిక్ ఎస్ఐ ప్రత్యేక చొరవ చూపాలని కోరారు. ఎస్ఐ సానుకూలంగా స్పందించి ప్రజల సహకారంతో ట్రాఫిక్ వ్యవస్థను మరింత మెరుగు పరుస్తానని హామీ ఇచ్చారు.

# ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ జడ్జి రాజగోపాల్‌ను కలిసిన టిడబ్ల్యూజేఎఫ్ (హెచ్-2843) నేతలు

### జర్నలిస్టుల ఇండ్ల స్థలాల అంశాన్ని జిల్లా అధ్యక్షులు సంతోష్ చక్రవర్తి ద్వారా తెలుసుకున్న ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ జడ్జి

**ఖమ్మం/అక్షిత బ్యూరో :** ఖమ్మం జిల్లాలో జర్నలిస్టులకు ఇండ్ల స్థలాల కేటాయింపుల అంశంలో నెలకొన్న అనిశ్చితిపై న్యాయ సహకారం అందించాలని కోరుతూ తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్-హెచ్-2843) జిల్లా కమిటీ బృందం జిల్లా ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ జడ్జి జి.రాజగోపాల్ ను ఆయన చాంబర్‌లో మర్యాద పూర్వకంగా కలిసింది. ఈ సందర్భంగా రాబోయే సంక్రాంతి పండుగను పురస్కరించుకుని ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ జడ్జి జి. రాజగోపాల్ కు ముందస్తు శుభాకాంక్షలు తెలియ జేశారు.ఈ భేటీలో జిల్లా అధ్యక్షులు టి సంతోష్ చక్రవర్తి మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో జర్నలిస్టులకు మంజూరైన ఇండ్ల స్థలాల విషయంలో ప్రస్తుత ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు తీవ్ర అనిశ్చితిని సృష్టిస్తున్నాయని జడ్జి దృష్టికి తీసుకువచ్చారు.



హైదరాబాద్‌లో న్యాయ నిపుణులు జర్నలిస్టుల ఇండ్ల స్థలాల అంశంపై చేసిన సూచనలు సుప్రీంకోర్టు తీర్పు ఆధారంగా ఉన్న న్యాయపరమైన అంశాలను వివరించి జర్నలిస్టులకు చట్టపరమైన పరిరక్షణ కల్పించాలని వినతిపత్రం ద్వారా విజ్ఞప్తి చేశారు.

దీనికి స్పందించిన ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ జడ్జి రాజగోపాల్ సుప్రీంకోర్టు తీర్పులు దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలకు వర్తిస్తాయని స్పష్టం చేశారు. జర్నలిస్టు సంఘాల ప్రతినిధులు సమర్పించిన వినతిపత్రంలోని అంశాలను క్షుణ్ణంగా పరిశీలించి చట్ట పరిధిలో సాధ్యమైన న్యాయ సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. సమాజంలో జర్నలిస్టుల పాత్ర అత్యంత కీలకమని కఠిన పరిస్థితులను ఎదుర్కొంటూ ప్రజల పక్షాన నిలబడి వారు చేస్తున్న సేవలు ప్రశంసనీయమని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి నానబాల రామకృష్ణ కోశాధికారి అర్వపల్లి నగేష్ టీబీజేఏ జిల్లా అధ్యక్షులు వందనపు సామ్రాట్ గుప్తా ప్రెస్ క్లబ్ ప్రెసిడెంట్ అంతోటి శ్రీనివాస్ లీగల్ అడ్వైజర్ పసుపులేటి శ్రీనివాస రావు, కుంభం రవి కుమార్ కాసోజు శ్రీధర్ సుధాగాని కరుణాకర్ కప్పల మధు గౌడ్ సాపవత్ నాగరాజు చిన్నంశెట్టి రాంబాబు అమరబోయిన ఉపేందర్ కందరపోయిన నాగకృష్ణ వంగ పుంగమ గౌడ్ కొండల్ ఎలుగోటి వెంకట్ కరాటే వేణు నాయిని స్వాతి తుమ్మలపల్లి శ్రీనివాస్ షేక్ సోందుమియా మల్లెల శిల్ప రమేష్ గంటేల కుమార్ మందడపు మనోహర్ సురేష్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY
జాతీయ దినపత్రిక



# సీఎం కప్-2026 టార్చ్ ర్యాలీకి ఘన స్వాగతం

### సత్తుపల్లి మండలంలో క్రీడా జ్యోతి ప్రవేశం

### జ్యోతి వెలిగించి ప్రారంభించిన ఎమ్మెల్యే మట్టా రాగమయి




సత్తుపల్లి, అక్షిత న్యూస్: సీఎం కప్?2026 క్రీడా పోటీలలో భాగంగా శుక్రవారం రోజు (09-01-2026) మధ్యాహ్నం 1.30 గంటలకు క్రీడా టార్చ్ ర్యాలీ జ్యోతి సత్తుపల్లి మండలంలోకి ఘనంగా ప్రవేశించింది. ఈ సందర్భంగా నిర్వహించిన టార్చ్ ర్యాలీకార్యక్రమం ఉత్సాహంగా సాగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ క్రీడా టార్చ్ జ్యోతిని వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ, సీఎం కప్ పోటీలు గ్రామీణ స్థాయి ప్రతిభను వెలికి తీసేందుకు దోహదపడతాయని, యువత క్రీడల్లో ముందుకు రావాలని ప్రోత్సాహక సందేశం ఇచ్చారు. సీఎం కప్ పోటీలను విజయవంతం చేయాలని, ప్రతి ఒక్కరూ క్రీడాస్ఫూర్తితో పాల్గొనాలని ఆమె పిలుపునిచ్చారు. క్రీడల ద్వారా శారీరక దృఢత్వం క్రమశిక్షణ ఐక్యత పెంపొందుతాయని తెలిపారు. ఈనెల 17వ తేదీ నుండి జరగబోవు సీఎం కప్ క్రీడలలో ఔత్సాహితులైన క్రీడాకారులు ప్రతి ఒక్కరూ గ్రామ, మండల, నియోజకవర్గ మరియు జిల్లా స్థాయిలో పాల్గొని జయప్రదం చేయాలని సూచించారు. ఈ టార్చ్ ర్యాలీ సత్తుపల్లి ప్రాంతంలో క్రీడా ఉత్సాహాన్ని మరింత పెంచిందని జిల్లా యువజన క్రీడల అధికారి సునీల్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్, ఎండిఓ, ఎంఈఓ, ప్రధానోపాధ్యాయులునాగేశ్వరరావు, సోందు, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, వృత్తి విద్యా ఉపాధ్యాయులు మరియు క్రీడాభిమానులు పాల్గొన్నారు.

## పేదల ఆకలి నివారణకు హంగర్ సర్వీస్

### వారం రోజులు పాటు అన్నదానం

### శభాష్ సత్తుపల్లి లయన్స్




సత్తుపల్లి, అక్షిత న్యూస్: సత్తుపల్లి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పెద్దఎత్తున జరుగుతున్న సేవా కార్యక్రమాల పట్ల ప్రజల నుంచి పెద్దఎత్తున అభినందనలు వస్తున్నాయి. గత నెలలో పేదల కోసం ఉచిత అంబులెన్స్ సేవలు ప్రారంభించారు.

గత 780 రోజులు గా ప్రతిరోజూ ఉదయం ప్రభుత్వాసుపత్రిలో రోగులకు, బస్టాండ్ కూడలిలో యాచకులు, పేదలకు అల్పాహారం అందజేస్తున్నారు.

**తాజాగా హంగర్ వారోత్సవాలు..**

సత్తుపల్లి లయన్స్ క్లబ్ అధ్యక్షులు గోగడ రమేశ్ ఆధ్వర్యంలో గత వారం రోజులుగా సత్తుపల్లి లో హంగర్ సేవా వారోత్సవం లో భాగంగా పేదలకు ఉచిత అన్నదానం చేస్తున్నారు. ఇందులో భాగంగా శుక్రవారం ప్రభుత్వసుపత్రులో, మసీదు రోడ్ తదితర చోట్ల రోగులకు, వృద్ధులకు, పేదలకు, యాచకులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రైవేట్ పాఠశాలల సంఘం సత్తుపల్లి డివిజన్ అధ్యక్షులు పసుపులేటి నాగేశ్వరరావు, టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు గాదె చెన్నారావు, లయన్స్ సభ్యులు మరిశెట్టి సాంబశివ గుప్తా, పెనుగొండ రమేష్, గట్టే వాసు, సలీం, కలీల్, రహమద్, శ్రీను, వల్లి, యూనిస్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ గ్రామ పాలన ఆఫీసర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గా షేక్ నాగుల్ మీరా

### టీజీపివో రాష్ట్ర ఉపాధ్యక్షులుగా శీలం వెంకటేశ్వర్లు



ఖమ్మం /అక్షిత బ్యూరో : తెలంగాణ గ్రామ పాలన ఆఫీసర్స్ యూనియన్ సర్వసభ సమావేశం టీఎన్జీవోస్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించారు. ఖమ్మం జిల్లా కమిటీ తో పాటు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గా షేక్ నాగుల్ మీరా ను టీజిపివో రాష్ట్ర ఉపాధ్యక్షులు గా శీలం వెంకటేశ్వర్లు నియమితులైనారు.

టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు జేఏసీ చైర్మన్ గుంటుపల్లి శ్రీనివాస్ ట్రెసా జిల్లా అధ్యక్షులు తుంబురు సునీల్ రెడ్డి రాష్ట్ర ఉపాధ్యక్షులు కారుమంచి శ్రీనివాసరావు టీఎన్జీవోస్ రాష్ట్ర కార్యదర్శి జయపాల్ హాజరైనారు. ఈ సందర్భంగా రాష్ట్ర కమిటీకి ఎన్నికైన నాగుల్ మీరా శీలం వెంకటేశ్వర్లుకు ఖమ్మం జిల్లా టీజిపిఓ జిల్లా కమిటీ టీఎన్జీవో ట్రెస్సా నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.

## బీమా పథకంతో బాధిత కుటుంబానికి ఆర్థిక భరోసా

### మృతుడి భార్య ఖాతాలో రూ. 2 లక్షల జమ




నర్సంపేట అక్షిత ప్రతినిధి : మండలంలోని బంజరపల్లి గ్రామం వాగ్యానాయక్ తండాకు చెందిన లావుడ్యా స్వామి కుటుంబానికి 'ప్రధానమంత్రి జీవన్ జ్యోతి' బీమా పథకం కొండంత అండగా నిలిచింది. కొద్దిరోజుల క్రితం స్వామి గుండెపోటుతో మరణించగా, ఆయన గతంలో నెక్కొండ భారతీయ స్టేట్ బ్యాంక్ (ఎస్‌బీఐ) శాఖలో ఈ బీమా పథకాన్ని నమోదు చేసుకున్నారు. ఇందుకు సంబంధించిన రూ. 2 లక్షల బీమా సొమ్మును శుక్రవారం ఆయన భార్య లావుడ్యా సునీత ఖాతాలో బ్యాంక్ అధికారులు జమ చేశారు.

ఈ సందర్భంగా సునీత మాట్లాడుతూ.. ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న తమకు ఈ బీమా సొమ్ము ఎంతో భరోసానిచ్చిందని, ఈ మొత్తాన్ని పిల్లల చదువుల కోసం వినియోగించుకుంటానని తెలిపారు. తమకు సహకరించిన బ్యాంక్ శాఖాధికారి ఐలయ్య, మండల ఆర్థిక అక్షరాస్యత కౌన్సిలర్ మహేష్‌కు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం బ్యాంక్ శాఖాధికారి ఐలయ్య మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న బీమా పథకాలపై గ్రామీణ ప్రజలు అవగాహన పెంచుకోవాలని, ప్రతి ఒక్కరూ వీటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## సాధనతో విధుల్లో మరింత రాణించ వచ్చు

### ఈస్ట్‌జోన్ డిసిపి అంకిత్ కుమార్





వరంగల్, అక్షిత బ్యూరో: నిత్యం సాధన చేయడం చేయడం ద్వారా విధుల్లో మరింత రాణించగలమని ఈస్ట్‌జోన్ డిసిపి అంకిత్ కుమార్ తెలిపారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ ఆర్మ్డ్ రిజర్వ్ పోలీసులకు పదిహేను రోజుల పాటు నిర్వహించే పున:శ్చరణ తరగతులను ఈస్ట్‌జోన్ డిసిపి శుక్రవారం ప్రారంభించారు.

ఈ సందర్భంగా సాయుధ పోలీసులు మార్చ్‌ఫాస్ట్ నిర్వహించారు. ఏడాది ఒకసారి నిర్వహించే ఈ పున:శ్చరణ శిక్షణా తరగతుల్లో భాగంగా సిబ్బందికి పిటి, యోగ, పరేడ్, ఆయుధ పరేడ్, మాబ్ డ్రిల్, ఫైరింగ్, మ్యాప్ రీడిరగ్‌లో శిక్షణ అందించడంతో పాటు వ్యక్తిగత భద్రత అధికారులు నిర్వహించాల్సిన విధులపై శిక్షణ అందజేయడంతో జరుగుతుందని. అనంతరం డిసిపి మాట్లాడుతూ నిర్వహించాల్సిన విధుల నిబ్ధత కలిగించాలని, అలాగే కొన్ని సందర్భాల్లో సమయస్ఫూర్తి వ్యవహరిస్తూ అప్పగించిన విధులు సమర్ధవంతంగా పూర్తి చేయాల్సి వుంటుంది. ఈ కార్యక్రమములో ఏఆర్ అదనపు డిసిపిలు సురేష్‌కుమార్, శ్రీనివాస్, ఏసీపీ సురేంద్ర, ఆర్.ఐలు స్పర్జన్‌రాజ్, శ్రీధర్, సతీష్, శ్రీనివాసులు, చంద్రశేఖర్‌తో పాటు ఆర్.ఎస్.ఐలు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.